ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
వెలుగు
SHANMUKHAVELUGU
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 247
శనివారం 19 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


అమెరికాకు వ్యతిరేకంగా ఇరాన్‌లో భారీ ర్యాలీ..



లక్షలాది మంది రోడ్లపైకి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 18)

అగ్ర రాజ్యం అమెరికా తీరుపై ఇరాన్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధం మొదలై నెలలు గడుస్తున్నా.. దుందుడుకు చర్యలు ఆగడం లేదంటూ శుక్రవారం లక్షలాది మంది ఇరాన్ పౌరులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశం కోసం తాము కూడా ఆయుధాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ నాశనమవ్వాలంటూ నినాదాలు చేశారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్‌లో చేపట్టిన అతి పెద్ద ర్యాలీ ఇదే. దేశ ఐక్యతను ప్రతిబింబించేలా ప్రభుత్వ సూచన మేరకు శుక్రవారం భారీ సంఖ్యలో ఇరాన్ పౌరులు రోడ్ల మీదకు వచ్చారు. ▶2లో



అగ్రరాజ్య పెత్తందారీతనం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 18)

సర్వసత్తాక సార్వభౌమ రాజ్యాల సమాహారమే ప్రపంచం. దేశాలన్నీ పరస్పరం సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవడం విశ్వశాంతికి ప్రాథమిక అవసరం. అంతర్జాతీయ వ్యాపార, దౌత్య సంబంధాల నిర్వహణలో ప్రతి దేశమూ స్వీయ ప్రాధమ్యాలకు అనుగుణంగా వ్యవహరించడం సహజం. దాన్ని ఓపలేని అమెరికా– అందరూ తన అదుపాజ్ఞల్లోనే నడుచుకోవాలని భీష్మిస్తుంటుంది. ఆ పెత్తందారీతనంతోనే సైనిక జోక్యాలు, వాణిజ్య యుద్ధాలతో ప్రపంచాన్ని సంక్షోభాల్లోకి నెట్టడం అగ్రరాజ్యానికి రివాజైంది. ట్రంప్ అధ్యక్షతన టారిఫ్‌ల బాదుడుతో ఇప్పుడు విశ్వవాణిజ్యాన్ని అతలాకుతలం చేస్తోంది. ఈ క్రమంలోనే ఇరాన్, రష్యాలను మరింతగా చక్రబంధంలో ఇరికించడంతో పాటు వాటితో వ్యాపారం చేసే చైనా, భారత్ వంటి దేశాలపై సుంకాల మోతకు అధ్యక్షుడికి అధికారమిచ్చే బిల్లుకు అమెరికన్ కాంగ్రెస్ తాజాగా ఆమోదముద్ర వేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల మూలంగా ఇంధన మార్కెట్లు ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉన్నాయి. అది చాలదన్నట్లు రష్యా చమురుకు అమెరికా మోకాలడ్డితే ధరలు ఇంకా పైకి ఎగబాకే ప్రమాదముంది. మాస్కో నుంచి మరెవ్వరూ ఆయిల్ కొనకూడదంటూ కన్నెర్ర చేస్తున్న ▶2లో

మోడీ జెన్ జీ స్లాంగ్... వారితో డైరెక్ట్ కనెక్షన్!



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 18)

నరేంద్ర మోడీని అత్యంత విజయవంతమైన నాయకుడుగా ఎందుకు చెబుతారు అన్నది కనుక విశ్లేషించుకుంటే చాలా విషయాలు బోధపడతాయి. ఆయన చిన్న కుదుపులు తన రాజకీయ ప్రస్థానంలో వచ్చినా వెంటనే గమనిస్తారు. వాటిని సరి చేసుకునేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ముందుకు వస్తారు. లోటు ఎక్కడ జరిగిందో దానిని పూరించేందుకు చూస్తారు. అందుకే పాతికేళ్ళుగా ముఖ్యమంత్రిగా ప్రధానిగా అధికార కేంద్రంలో ఆయన ఉన్నారు. ఊరకే విజయాలు ఎవరి దరికీ చేరవు. మోడీ వంటి గ్లోబల్ లీడర్ కూడా అవసరమైన వేళ గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితులను చూసి మరీ కొత్త వ్యూహాలు రూపొందించగలరు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే మోడీ ఎదుగుదల ఆకాశం వైపుగా సాగుతున్నా వాటి వేళ్ళు మాత్రం భూమి లోతుల్లోనే ఉన్నాయి. ఆయన కార్యకర్త నుంచి వచ్చిన నాయకుడు. అందుకే మోడీ వెంట విజయాలు అని అంటున్నారు.

అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పియర్ టవర్

సీఆర్డీఏ సమావేశంలో చంద్రబాబు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ 66వ అథారిటీ సమావేశం
- అసెంబ్లీ భవనంపై రూ.661 కోట్లతో స్పియర్ టవర్ నిర్మాణానికి ఆమోదం
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.1548 కోట్ల టెండర్లకు గ్రీన్ సిగ్నల్
- విజయవాడ-గుంటూరును కలుపుతూ మాస్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థకు ప్రణాళికలు
- ఎకరం లోపు రైతులకు కూడా యాన్యుటీ చెల్లింపునకు సమావేశం అంగీకారం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 18)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. రాజధాని నగరానికి మకుటాయమానంగా నిలిచేలా అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పియర్ టవర్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. స్పియర్ టవర్, లిఫ్టుల నిర్మాణం కోసం రూ.661 కోట్ల వ్యయానికి సమావేశం అంగీకారం తెలిపింది. ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అసెంబ్లీ భవనంపై నిర్మించే ఈ స్పియర్, ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా, ఓ వ్యూ పాయింట్‌తో సహా నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లోని ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్లలో మౌలిక ▶2లో

నౌకను ఢీకొట్టి మాపైనే నిందలా?.. పాక్ తీరుపై మండిపడ్డ భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 18)

అరేబియా సముద్రం అంతర్జాతీయ జలాల్లో భారత్–పాక్ యుద్ధ నౌకలు ఢీకొన్న ఘటనలో పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో భారత నౌక రెచ్చగొట్టే, ఆమోదయోగ్యం కాని చర్యలకు పాల్పడిందని ఆ దేశ విదేశాంగశాఖ చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్‌వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దాయాది దేశం తీరుపై మండిపడ్డారు.

అమెరికా యుద్ధనౌకను ముంచేయాలని పాక్ అధికారుల ప్లాన్

"నౌకను ఢీకొట్టిన వ్యవహారంపై పాక్ రాయబారికి సమన్లు జారీ చేసిన అనంతరం ఆ దేశ ప్రతిస్పందన చూశాం. భారత్‌పై నిందలు వేసేందుకు చేసిన వారి ప్రయత్నాలన్నీ ముందస్తుగా ఊహించినవే. వారి ఆరోపణలను తిరస్కరిస్తున్నాం. ప్రమాదకర విన్యాసాలు, కసరత్తులు చేసి.. 1991లో భారత్–పాక్ చేసుకున్న ఒప్పందంలోని అంశాలను పాక్ ఉల్లఘించింది. సముద్రంలో ఢీకొనడాన్ని నిరోధించే అంతర్జాతీయ నిబంధనలను సైతం పాటించకుండా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడింది" అని జయస్‌వాల్ స్పష్టం చేశారు. అయితే, ఈ ఘటనలో భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతా కు పెద్దగా నష్టం జరగలేదని, ప్రస్తుతం సముద్రంలోనే ఉందన్నారు.

ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

ఏఐ స్కిల్స్ తప్పనిసరి: నారా లోకేశ్ ఆదేశాలు

నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం

10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం

విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 18)


రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారు చేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన ▶2లో

వైసీపీ నేత కారుమూరి కష్టాలు ఇంతింత కాదయా!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 18)

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కష్టాలు అన్నీ ఇన్నీలా కనిపించడం లేదు. ఒకవైపు వయో సంబంధిత ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



కష్టాలు అన్నీ ఇన్నీలా కనిపించడం లేదు. ఒకవైపు వయో సంబంధిత ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మరోవైపు.. వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం కేసు ఆయన వెంటాడుతోంది. తాజాగా ఈ కేసును విచారిస్తున్న విజయవాడ పోలీసు కమిషనర్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు కారుమూరిని కస్టడీలోకి తీసుకున్నారు. గతంలో ఈ కేసుకు సంబంధించి ఎన్ ఫోర్స్ మెంటు డైరెక్టరేట్(ఈడీ) అధికారులు ఆయనను అరెస్టు చేయడం చంచల్ గూడ ▶2లో

కడప బరిలో వైఎస్ సునీత? పొలిటకల్ హీట్, జగన్ కి షాక్!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 18)

స్థానిక ఎన్నికల సమయంలో ఏపీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రెండున్నరేళ్ల తర్వాత జరగనున్న లోకల్ వార్ ను కూటమి పార్టీలు రెఫరెండంగా భావిస్తుండగా, ప్రభుత్వ వ్యతిరేకతను వాడుకుని మెజార్టీ స్థానాల్లో గెలవాలని విపక్షం వైసీపీ భావిస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఎక్కడా ఏకగ్రీవ ఎన్నికలకు అవకాశం ఇవ్వకుండా పోరాడాలని వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి చేసిన ప్రకటనతో ఎన్నికల వాతావరణం వేడెక్కిపోయింది. ఇదేసమయంలో జగన్ రెడ్డిని సొంత జిల్లాలో ఇరుకన పెట్టేలా ఆయన చిన్నాన్న కుమార్తె వైఎస్ సునీతారెడ్డి రంగంలోకి దిగారని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని టార్గెట్ చేస్తూ స్థానిక ఎన్నికల్లో తన సత్తా చూపించేందుకు డాక్టర్ వైఎస్ సునీత తహతహలాడుతున్నారని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ▶2లో

మొదటిపేజీ తరువాయి

అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పియర్ టవర్

సదుపాయాల అభివృద్ధికి రూ.1548 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ భూసమీకరణలోనూ ఎకరం కంటే తక్కువ భూమి ఉన్న చిన్న రైతులకు కూడా యాన్యుటీ చెల్లించే ప్రతిపాదనకు సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో పాటు, హోటళ్లు, పాఠశాలలకు భూములు కేటాయిస్తూ మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులకు కూడా అంగీకారం లభించింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాజధాని పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విజయవాడ, గుంటూరు సహా సమీప ప్రాంతాలను కలుపుతూ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఒక సమగ్ర మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిటీగా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్ రెవెన్యూ మోడల్స్‌పై అధ్యయనానికి ఓ కమిటీని నియమిస్తామని తెలిపారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరాలను కలిపి అమరావతి ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అమరావతి బ్రాండ్‌ను దేశ, విదేశాల్లో మార్మోగేలా విస్తృత ప్రచారం చేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఇటీవల లడఖ్‌లో ఓ బాలుడు మన రాష్ట్ర బైకర్‌ను 'అమరావతి నుంచి వచ్చారా' అని అడగడమే ప్రజల మనసుల్లో రాజధాని ఎంతగా నాటుకుపోయిందో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. "ప్రతీ పౌరుడూ ఇది నా నగరం అని భావించేలా అమరావతిని తీర్చిదిద్దాలి" అని ఆయన పేర్కొన్నారు. నగరంలో 50 శాతం పచ్చదనం, బయోడైవర్సిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని, కొండలు, నీటి వనరులను సుందర ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

అమెరికాకు వ్యతిరేకంగా ఇరాన్‌లో భారీ ర్యాలీ.. లక్షలాది మంది రోడ్లపైకి

జాతీయ పతాకాన్ని చేతబట్టి నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇరాన్ పోర్టులను దిగ్బంధనం సహా పలు ఆంక్షలు విధించడంపై మండిపడ్డారు. పరిమిత సైనిక శిక్షణ తీసుకొని, దేశ రక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువత.. సైనిక దుస్తులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. వీళ్లంతా పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్‌కు అదనపు లేయర్‌గా వ్యవహరించనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించనున్నారు. అమెరికా చర్యల నేపథ్యంలో తన బలాన్ని చాటుకునేందుకు ఇరాన్ ప్రభుత్వం ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు 6 లక్షల మందికిపైగా రిజిస్టర్ చేసుకోగా.. దాదాపు 10 లక్షల మందికి పైనే పాల్గొన్నారని టెహ్రాన్ గార్డ్ చీఫ్ జనరల్ హసన్ వెల్లడించారు.

అగ్రరాజ్య పెత్తందారీతనం

అమెరికా తన అణు పరిశ్రమ అవసరాలకు మాత్రం అక్కడి నుంచే యురేనియం కొనుగోళ్లకు సై అంటోంది. స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా అగ్రరాజ్యం ఆడుతున్న ఆధిపత్య క్రీడలు ప్రపంచ శ్రేయస్సుపై క్రీనీడలను ప్రసరింపజేస్తున్నాయి! ఇచ్చిన మాట మేరకు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ట్రంప్ ఆపలేకపోయారు. పైగా సమరానికి దిగకుండా ఉండాల్సిందని కీవ్‌నే తప్పుపట్టారు. తన విపరీత ధోరణితో ఆయన పాశ్చాత్య దేశాలను ఒకపక్క విస్మయానికి గురిచేస్తే- అదే సమయంలో ఆర్థిక ఆంక్షల సవాళ్లను రష్యా చాకచక్యంగా ఎదుర్కొంది. మార్కెట్లు, సరఫరా గొలుసుల వైవిధ్యీకరణ, షాడో ఫ్లీట్ వంటి వాటి ద్వారా ఇక్కట్లను అధిగమించింది. ఈ పరిస్థితుల్లో యుద్ధానికి ముగింపు పలికే నెపంతో మాస్కోపై మళ్లీ కొరడా ఝళిపిస్తున్న ట్రంప్ ఎంతవరకు నెగ్గుకురాగలరన్నది ప్రశ్నార్థకమే! రష్యా చమురును కొనుగోలు చేస్తూ యుద్ధరక్కసి కోరలకు పదునుపెడుతున్నారని ఇతర దేశాలపై గుడ్లురుముతున్న ట్రంప్- ఇజ్రాయెల్‌తో కలిసి చేసిందేంటి? ఇరాన్‌పై దండెత్తి హర్మూజ్ జలసంధి మూసివేతకు కారణమై ఇంధన కల్లోలాన్ని సృష్టించారు. ఆయుధాలతో ఇరాన్‌పై గెలవలేక ఇప్పుడు ఆ దేశాన్ని మరిన్ని ఆంక్షల చట్రంలోకి నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న చైనా- డాలర్ ఆధిపత్యానికి గండికొట్టాలని చూస్తోంది. గతంలో ట్రంప్ టారిఫ్‌లకు ప్రతిసుంకాలతో గట్టిగా బదులిచ్చిన బీజింగ్- కీలక ఖనిజ సరఫరాలను నియంత్రించి అగ్రరాజ్యం వెనక్కి తగ్గేలా చేసింది. కాబట్టి ప్రతిపాదిత నూతన సుంకాలతో చైనాను నిలువరించడమూ అమెరికాకు అంత సులభసాధ్యం కాదు! ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఒక కొలిక్కి రానుందన్న కథనాలు వెలువడుతున్నాయి. అందులో తనకు అనుకూలమైన నిబంధనల కోసం భారత్‌పై ఒత్తిడి పెంచాలన్న అగ్రరాజ్య కుటిల తలంపే తాజా బిల్లులో కనిపిస్తోంది. అమెరికాతో ఒప్పందం వల్ల దేశీయ రైతులు, వ్యాపారులు, చిన్న పరిశ్రమలకు ఎలాంటి నష్టం కలగకుండా చూస్తామని కేంద్రం ఇప్పటికే స్పష్టంచేసింది. విదేశాల నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారతావని ఇంధన భద్రతకే ప్రాధాన్యమిస్తామని మొన్న కూడా తేల్చిచెప్పింది. ఆ మేరకు అమెరికాతో సంప్రదింపులు సాగిస్తూనే- కీలక రంగాల్లో స్వావలంబన సాధనపై ప్రభుత్వం మరింతగా దృష్టిసారించాలి. పునరుత్పాదక ఇంధన వనరులను వీలైనంతగా అందిపుచ్చుకుంటూ బాహ్యశక్తుల ప్రభావం మన ఆర్థిక వ్యవస్థపై పడకుండా కాచుకోవాలి!

వైసీపీ నేత కారుమూరి కష్టాలు ఇంతింత కాదయా!

జైల్లో ఉంచడం తెలిసిందే.అయితే.. ఈ కేసును మరింత లోతుగా విచారించాలని భావించిన సిట్ అధికారులు కస్టడీ పిటిషన్ వేశారు. దీనికి నాంపల్లి కోర్టు ఓకే చెప్పడంతో గురువారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం.. కారుమూరిని విజయవాడకు తీసుకువచ్చారు. ఇక్కడ ఏసీబీ కోర్టులో ఆయనను హాజరు పరిచారు. లాంఛనాల అనంతరం.. సిట్ పోలీసులు ఆయనను కస్టడీలోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించనున్నారు. ఐదు రోజుల పాటు కస్టడీ విచారణకు నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

అసలేంటీ కేసు..?వైసీపీ హయాంలో లిక్కర్ రవాణా స్కామ్‌లో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీనికి కారుమూరి కుమారుడు సహా నాగేశ్వరరావు బాధ్యులని పేర్కొన్న ఈడీ గత ఆగస్టు 23న హైదరాబాద్ కొండాపూర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. మొత్తం 195 కోట్ల రూపాయల మేరకు కుంభకోణం ఆరోపణలు కారుమూరి కుటుంబాన్ని వెంటాడుతున్నాయి.గత ప్రభుత్వంలో మద్యం రవాణా కాంట్రాక్టుల టెండర్ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకుని, ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195 కోట్ల నుంచి రూ.250 కోట్ల వరకు నష్టం చేకూర్చారని కారుమూరిపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఆయనకు, ఆయన కుమారుడికి రూ.15 కోట్ల వరకు అందినట్టు ఈడీ అధికారులు చెబుతున్నారు. దీంతో కారుమూరికి కష్టాలు ఇప్పట్లో తొలిగేలా లేవని అంటున్నారు. మరోవైపు.. కారుమూరిని కస్టడీకి ఇవ్వడంపై వైసీపీ నేతలు గురువారం నిరసన వ్యక్తం చేయడం గమనార్హం.

ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఆర్ఈఐఎస్) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

కీలక నిర్ణయాలు ఇవే..టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు.అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కడప బరిలో వైఎస్ సునీత? పొలిటకల్ హీట్, జగన్ కి షాక్!!

జగన్ రెడ్డికి వ్యతిరేకంగా కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు మద్దతు ప్రకటించిన సునీత ఇప్పుడు స్థానిక ఎన్నికల సమయంలో కూటమి వైపు చూస్తున్నారని అంటున్నారు. తన తండ్రి వివేకా హత్య కేసు విషయంలో తగిన సహకారం అందలేదనే అసంతృప్తితో ఉన్న సునీత కడప జిల్లాలో వివేకా అభిమానులను అందరిని సంఘటితం చేయాలని భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో కూటమి తరఫున తమ కుటుంబానికి జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రతిపాదన పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.స్థానిక ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో సునీత సడన్ గా ఎంట్రీ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. తమ కుటుంబానికి జడ్పీ చైర్మన్ పదవి ఇస్తే కూటమి తరఫున ప్రచారం చేయడానికి కూడా సిద్ధమని సునీత చెప్పడంపై అధికార పార్టీ నేతలు కూడా కంగుతింటున్నారని అంటున్నారు. మాజీ జగన్ రెడ్డిపై కోపం తీర్చుకోవడానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనలో ఉన్న సునీత స్థానిక ఎన్నికల్లో తమ అవకాశాలను తన్నుకుపోయేలా ఉన్నారని అధికార పార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. ఇదే సమయంలో సునీత కనుక కూటమి తరఫున ప్రచారం చేస్తే తమకు తీవ్రంగా నష్టం జరిగే అవకాశం ఉందని వైసీపీ నాయకులు టెన్షన్ పడుతున్నారని చెబుతున్నారు.అయితే కడప జడ్పీ సీటు ఆశిస్తున్న సునీత నేరుగా పోటీ చేస్తారా? లేక కుటుంబంలో వేరొకరికి పోటీకి పెడతారా? అనే విషయంపై క్లారిటీ లేదని అంటున్నారు. ప్రధానంగా తన సమీప బంధువు ప్రదీప్ రెడ్డిని పులివెందుల జడ్పీటీసీగా పోటీకి నిలిపి కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా కూటమి తరపున గెలిపించాలని సునీత ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ప్రదీప్ రెడ్డి కాకుండా సునీతరెడ్డి పోటీ చేస్తే ఆలోచిస్తామని కూటమి నేతలు ఆఫర్ ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే తండ్రి హత్య కేసుపై న్యాయపోరాటం చేస్తున్న సునీతరెడ్డి ఆ విషయంలో తన పంతం నెగ్గేవరకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

కాగా, కడప లోకల్ ఫైట్ కు వైఎస్ సునీత రెడీ అవుతున్నారని జరుగుతున్న ప్రచారంపై వైసీపీలో హాట్ టాపిక్ నడుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సొంత జిల్లాలో గత స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలను వైసీపీ ఏకపక్షంగా గెలుచుకుంది. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి పూర్వవైభవం సంపాదించుకోవాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే సునీత, షర్మిల వంటివారు వల్ల ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇదే భయం వైసీపీ నేతలనూ వెంటాడుతోందని అంటున్నారు. ప్రధానంగా పులివెందుల మండలం, మున్సిపాలిటీతోపాటు నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు, కడప, కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో స్థానిక ఎన్నికలు వైఎస్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్షగా మారే ప్రమాదం ఉందని అంటున్నారు. ఈ నియోజకవర్గాల్లో వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత ప్రచారం చేస్తే ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.



ధర్మం గురించి జెన్‌జీ మాటలు.. ఆనందకరం: మోహన్ భాగవత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 18)

భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ అన్నారు. ప్రస్తుతం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత విరివిగా పాల్గొంటుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. మతం, ధర్మం పదవీ విరమణ తర్వాత చర్చించాల్సిన అంశాలు కావని.. అన్ని వయసుల వారు పాటించాల్సిన జీవన విధానాలని పేర్కొన్నారు. ప్రకృతిని, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఉజ్జయినిలో నిర్వహించిన యువ ధర్మ సంసద్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ధర్మం, మతం అనేవి కేవలం వృద్ధులకు సంబంధించిన విషయాలని కొందరు భావిస్తున్నారు. గీత, రామాయణం వంటివి పదవీ విరమణ తర్వాత చదవాల్సిన పుస్తకాలని అనుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో జెన్‌జీ ధర్మం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలపై ఆసక్తి చూపిస్తుండడం సంతోషకరమైన విషయం. ధర్మం భారతీయుల డీఎన్ఏలోనే ఉండి.. మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందనడానికి ఇదే ఉదాహరణ. విశ్వగురువుగా ఎదగాలంటే.. పూర్వీకుల నుంచి పొందిన ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భారత్ కొనసాగించాలి' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 18)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో, పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో నిర్వహించిన డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలను ఎరిక్షన్ బాబు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో మరింత సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ఘనంగా జాతీయ పోషణ మాసోత్సవాలు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 18)

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని చిన్నగంజాం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమలత అన్నారు. జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఇంకోల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చిన్నగంజాం సెక్టార్ పరిధిలోని 24 అంగన్‌వాడీ కేంద్రంల్లో శుక్రవారం పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మన అంగన్వాడి- మన బాధ్యత లో భాగంగా గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం గురించి, అంగన్వాడీ సెంటర్ కి వచ్చే చిన్నరుల మోను గుర్చి వివరిస్తూ వారు నేల వారి పేరగవలసిన బరువులపై అవగాహన కల్పించారు. అలాగే గర్భవతి నుంచి పుట్టిన బిడ్డ ఐదు సంవత్సరాలలోపు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య శాఖ సహయ సహకారంతో ఇస్తున్న వ్యాక్సినేషన్ గుర్చి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 18)

శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ జిల్లేలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరిశీలించి, అనంతరం ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకే కాకుండా, ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

19.08.26 శనివారం

పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)
శుక్రవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మద్దిపాడు, చీమకుర్తి, తాళ్ళూరు మండలాలలో విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయం, పాల ఉత్పత్తి కేంద్రం, కావ్యా అగ్రి సొల్యూషన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత కాట్రగడ్డ సాంబశివరావుకు సంబందించిన పల ఉత్పత్తి కేంద్రం (క్రా మిల్క్) సందర్శించి వారి నుండి వివరాలు సేకరించారు. సుమారు రూ.40 లక్షల పెట్టుబడితో సుమారు రోజుకు 150 లీటర్లు పాల ఉత్పత్తి సాదిస్తున్నామని సదరు యజమాని కలెక్టరు కు వివరించారు. అనంతరం చెన్నుపాటి రామాంజ





నేయులుకు సంబంధించి సుమారు 2.5 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వక్క ప్రధాన పంట కాగా అరటి, పసుపు, మునగ వివిధ రకాల పండ్ల సాగు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనతరం స్థానికు లు లేవనెత్తిన పలు అంశాలపై స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా సంబందిత అధికారులను ఆదేశించారు. ఇలాపావురం, నేకూనాంపేటలో వినూత్నంగా వరి సాగు చేస్తున్న పొలాలను పరిశీలించారు. అదేవిధముగా తాళ్ళూరు మండలం శివరాంపురం వద్ద గిరిధర్ కుమార్‌కు చెందిన కావ్య అగ్రి సొల్యూషన్స్, ▶4లో

ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు

ఇనాం, ఎస్టేట్ భూముల సమస్య పరిష్కారానికి సీఎం దిశా నిర్దేశం
భూముల సమస్య పరిష్కారానికి కలెక్టర్ కృషి అమోఘం
రహదారుల అభివృద్ధికి కలెక్టర్ కు ఎమ్మెల్యే వినతి
ఎన్ఆర్ఈజీఎస్ కొత్త పనులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 18)
ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారని ఒక నియోజకవర్గం నాలుగు వారాలలో సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం మార్టూరులో నిర్వహించిన గ్రీవెన్స్‌లో



▶4లో

ప్రజలను తిప్పుకోకండి... సరిగా పనిచేయండి

సిబ్బంది పనితీరు పై ఫిర్యాదులు వస్తున్నాయి
ప్రజల్లో సంతృప్తి పెరిగేలా పనిచేయాలి
విద్యుత్‌శాఖ పై సమీక్ష చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 18)
కందుకూరు నియోజకవర్గంలో విద్యుత్‌శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు, విద్యుత్ సరఫరాలో సమస్యలు, సిబ్బంది పనితీరు పై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, అన్ని మండలాల



▶4లో

యువతకు బంగారు పునాదులు వేస్తున్నాం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 18)
ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను జగన్ మోసగిస్తే ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ రాష్ట్ర యువతకు బంగారు పునాదులు వేస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. ఒంగోలు నగరంలోని క్విన్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డితో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులు పూర్తికాగానే యువతకు ఉద్యోగాలు లభించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కేవలం రెండేళ్ల కాలంలో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకొంటున్నారని దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని దామచర్ల తెలిపారు. ఈ ఏడాది 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను మంత్రి లోకేష్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ▶4లో

దుపాడు, మేడపి 'స్వర్ణ గ్రామ' కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆకస్మిక తనిఖీ



▶4లో

సిబ్బంది హాజరు, భూ సర్వేలు, పెన్షన్ల పంపిణీల పై క్షేత్రస్థాయి పరిశీలన
రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేయాలని ఆదేశం
ప్రభుత్వ సేవల పై ప్రజల్లో పాజిటివ్ పర్సెప్షన్ పెంచేలా కృషి చేయాలని ఆదేశం
పెన్షన్ల డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి
గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలి
కలెక్టర్ ఎం విజయ సునీత

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 18)
వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని (తరువాయి 4లో...)

రైతు ఇంటికి చేరిన ట్రాన్స్‌ఫార్మర్

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 18)
"అక్షరాల రూ.7 వేలు ఇస్తేనే హెడ్జ్ ఫీజు వేస్తా" అనే శీర్షికతో వచ్చిన కథనానికి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. యుద్ధప్రాతిపదికన పీసీపల్లి మండలం గుంటుపల్లికి చెందిన నరాల గాయత్రి అనే మహిళా రైతు వ్యవసాయ భూమికి చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేసి వారి ఇంటి వద్దకు శుక్రవారం రాత్రి చేర్చారు. చీకటి పడడంతో శనివారం ఉదయం ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆ శాఖ అధికారులు ఆ రైతుకు తెలిపారు. షణ్ముఖ వెలుగు దినపత్రికలో వచ్చిన కథనంతో ఉన్నతాధికారులు స్పందించి తమ పొలంలో వరి నాటుకునేలా చర్యలు తీసుకున్న విద్యుత్‌శాఖ అధికారులకు, కథనం ప్రచురించి తమ సమస్యను విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించినందుకు వెలుగు దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో బోరు కింద వరి సాగు చేసుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతుంటే గ్రామాల్లో విద్యుత్‌శాఖ సిబ్బంది అలివిగాని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రైతు సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.




షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

రూ.7 వేలు ఇస్తేనే హెడ్జ్ ఫీజ్ వేస్తా

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 17)
అక్షరాల రూ.7 వేలు ఇస్తేనే హెడ్జ్ ఫీజు వేస్తానని విద్యుత్‌శాఖ లైన్ మెన్ అంటున్నాడని పీసీపల్లి మండలం గుంటుపల్లికి చెందిన నరాల గాయత్రి అనే మహిళా రైతు వాపోయింది. మూడు రోజుల క్రితం మా పొలానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ హెడ్జ్ ఫీజు పోయిందని, ఈ నెల 13వ తేదీ నుంచి లైన్‌మెన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని ఆమె తెలిపారు. మొదట సమాధానమే చెప్పని లైన్‌మెన్ ఆ తర్వాత రూ.7 వేలు ఇస్తేనే ఫీజులు వేస్తామని ఖరాఖండిగా చెప్పాడని ఆమె వాపోయింది. లైన్‌మెన్ అవినీతి, నిర్లక్ష్యం పై గురువారం మార్కాపురం విద్యుత్‌శాఖ ఎస్ఈ అబ్దుల్ కరీంకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. హెడ్జ్ ఫీజు వేయనందు వలన వరినాట్లు ఆగిపోయాయని ఆ మహిళా రైతు వాపోయింది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి లైన్‌మెన్ పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు.



పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



సోలార్ డ్రయ్యర్, కృషి హెర్బల్ అండ్ హోమ కేర్ సెంటర్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రకృతి సాగు చేస్తున్న పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని, జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సుమారు 2.5 ఎకరాలలో సుమారు ఇరవై తొమ్మిది లక్షల రూపాయల పెట్టుబడిలో వైవిద్యమిన్ పంటల సాగు చేస్తున్నారు.



వరి పంటలో కలుపు రాకుండా సాగు చేస్తున్నారు. అదొక కొత్త పద్దతి నూకలు చల్లుట ద్వారా సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా పంట పుష్కలంగా ఉందన్నారు. దీనిని జిల్లా స్థాయిలో ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించి ఉన్నారన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల బీడు భూములలో, సాగు చేయడానికి వీలు లేని పొలాలలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, ప్రకృతి





వ్యవసాయాధికారి సుభాషిణి, గ్రౌండ్ వాటర్, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను తిప్పుకోకండి... సరిగా పనిచేయండి



ప్రజలు సమావేశంలో పాల్గొన్నారు. మండలాల్లో విద్యుత్ సమస్యలు, జరుగుతున్న పనులు, ఆర్‌డిఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో అమలవుతున్న కార్యక్రమాలు, కొత్త ప్రతిపాదనలపై ఎమ్మెల్యే సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు, ఇతర పరికరాలు మార్చటం, ఇంకా ఫిర్యాదుల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, నిత్యం ప్రతిచోటా వారి పై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. చిన్న పని కోసం కూడా అనేకసార్లు తిప్పించుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తమకు అందుతున్న విద్యుత్ సేవల పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, వారిలో సంతృప్తి శాతం పెంచే విధంగా ఇక నుంచి సిబ్బంది, అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు వారిని ఆదేశించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉన్నందున రైతుల డిమాండ్‌కు అనుగుణంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్తు సరఫరా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారు

మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని కార్యకర్తలకు, నాయకులకు వచ్చే మున్సిపల్ ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేశారు. ముందుగా పట్టణ తెలుగుదేశం నాయకులు మున్సిపల్ ఎన్నికల గురించి ప్రసంగించారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని, ఇప్పటికే ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురం జిల్లా అందరి కృషితో సాధించామని, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేశామని, రైతుల కొరకు ఈ ప్రాంతంను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామని, జల్ వన్ మిషన్, అమృత్ 2 పథకం కింద నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా త్రాగునీటిని అందించబోతున్నామన్నారు. ఇప్పటి నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ వార్డుల్లోకి వెళ్లి చేసిన అభివృద్ధి పథకాలను అందరికీ సవివరంగా వివరించాలని, ఇంతకు ముందు ఏ ప్రభుత్వం మార్కాపురం ప్రాంతాన్ని ఈ రకంగా అభివృద్ధి చేసింది లేదని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మార్కాపురం పట్టణంలోని 40 వార్డులను, చైర్మన్ అభ్యర్థిని గెలిపించి ఈ ప్రాంతాన్ని ఇంత అభివృద్ధి చేయడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్‌గా ఇద్దామని అన్నారు. ఏ రిజర్వేషన్ వచ్చినా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వార్డుల్లో నాయకులు సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసుకుందామన్నారు. ప్రతి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించాలని సూచించారు. ఈ సమావేశానికి మార్కాపురం పట్టణంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

దుపాడు, మేడపి 'స్వర్ణ గ్రామ' కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆకస్మిక తనిఖీ

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, సెప్టెంబర్ 18)



త్రిపురాంతకం మండల పరిధిలోని దుపాడు, మేడపి గ్రామపంచాయతీ 'స్వర్ణ గ్రామ' కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు ఈ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ గ్రామ కార్యాలయాల్లోని ఉద్యోగుల హాజరు పట్టికలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల్లో పాజిటివ్ పర్సెప్షన్ మరింత పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. తదనంతరం కార్యాలయాల పరిధిలో జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెన్షన్ల దరఖాస్తుకు నేడు చివరి తేదీ కావడం వల్ల దరఖాస్తులన్నిస్వీకరించి, అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నిర్దేశిత సమయంలో పెన్షన్ల పంపిణీ పూర్తికావాలని సూచించారు. పెన్షన్ల డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా పూర్తిచేయాలని రీ సర్వే అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని సిబ్బందికి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపం లేకుండా నిరంతరం డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ చేపట్టాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిఎస్ఓ అంకయ్య, మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువతకు బంగారు పునాదులు వేస్తున్నాం



దీనిలో భాగంగా ఇటీవల ఏపీపీఎస్సీ ద్వారా 892 ఉద్యోగాలు, పోలీస్‌శాఖలో 2,050 పోస్టులు, అగ్నిమాక శాఖలో 147 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మూడు వేల టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు. ఇకపై ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత బంగారు పునాదులు వేస్తున్నామని దామచర్ల జనార్థన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత కళ్యాణ్ చక్రవర్తి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించి ,సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఇనాం,ఎస్టేట్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ విషయంలో కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పర్చూరు నియోజకవర్గంలో మైనింగ్ రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం సమకూరుతోందని, అందుకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. పర్చూరు చెరువుకు ఎన్ఎస్పీ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.50 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ఫిల్టర్ బెడ్లను ఆధునికీకరించి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

రహదారుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి...

నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే ఏలూరి కోరారు. రూ.7.50 కోట్లతో మార్టూరు-కొణిదెన రోడ్డు, గ్రానైట్ ఫ్యాక్టరీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్టూరు ఎంఎస్ఎంఈ పార్క్ పనులను టేకప్ చేసి త్వరితగతిన అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సీబీఎస్ఈ పాఠశాలలు లేవని, కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అవసరమైన సహకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గంలో లక్కవరం, జంగమేశ్వర పురం, అగ్రహారం ఎదుబాడు గ్రామాలలో ఇనాం, ఏస్టేట్ భూములకు హక్కులు కల్పించేలా ఫైలు కీలకంగా కదిలించారని, ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టించారని పేర్కొన్నారు. గ్రామ సర్వీస్ ఇనాం భూములపై సాగు చేసుకుంటున్న వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించే ఎన్ఆర్ఈజీఎస్ కింద కొత్త పనులను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం వర్షాలు లేవు పంటలు లేవు. ప్రజలు పనులు అడుగుతున్నారని పేద ప్రజల బతుకుదెరువుకు, అభివృద్ధికి కొత్త పనులు లేబర్ కాంపోనెంట్‌తో ఇచ్చేలా చూస్తే ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

బ్యాంకు రుణాల పేరుతో మోసం చేశారంటూ వినాయక స్వశక్తి సంఘం' డ్వాక్రా మహిళలు నిరసన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నమ్మించి తమ ఆధార్, పాన్ కార్డులు, ఫొటోలు తీసుకుని, తమ పేర్లపై అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయించి, తమకు తెలియకుండా మిగిలిన మొత్తాన్ని ఇతరులు తీసుకున్నారని ఆరోపిస్తూ ఒంగోలుకు చెందిన పది మంది మహిళలు ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం 2023 మార్చి నెలలో దేవుడు చెరువు ప్రాంతానికి చెందిన సుజాత, జి.భవాని, రాజీవ్ కాలనీకి చెందిన తాటిపర్తి సునీత తమను తాము బ్యాంకులకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్‌గా పరిచయం చేసుకున్నారని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.20 వేల వరకు బ్యాంకు రుణం ఇప్పిస్తామని, అందులో రూ.10 వేలు మాత్రమే బ్యాంకుకు తిరిగి చెల్లించాలని, మిగిలిన రూ.10 వేలు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పి నమ్మించినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం తమతో పాటు మరో మహిళను కలుపుకుని మొత్తం పది మందితో 'వినాయక స్వశక్తి సంఘం' పేరుతో గ్రూపు ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మెప్మా సీసీ కొండయ్యతో కలిసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిమ్స్ బ్రాంచ్‌కు తీసుకెళ్లి, బ్యాంకు ఖాతాలు లేని వారి పేర్లపై ఎలాంటి డిపాజిట్ లేకుండానే జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరిపించారని తెలిపారు. బ్యాంకు మేనేజర్ విక్రమ్ కుమార్ సింగ్, ఫీల్డ్ ఆఫీసర్ జి హుస్సేనయ్య, మెప్మా సీసీ కొండయ్య, రిసోర్స్ పర్సన్స్ సుజాత, భవాని, సునీతలు తమకు తెలియకుండా రుణ ప్రక్రియకు సంబంధించిన వ్యవహారాలు నిర్వహించారని ఆరోపించారు. తమకు ఒక్కొక్కరికి రూ.20 వేల రుణం మాత్రమే వస్తుందని చెప్పినట్లు తెలిపారు. 2023 ఏప్రిల్ 24న బ్యాంకుకు వెళ్లిన సమయంలో తమ తొమ్మిది మంది ఖాతాల్లో ఒక్కొక్కరి పేరుపై సుమారు రూ.1,16,759 చొప్పున నగదు జమ అయినట్లు గుర్తించామని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా, తమకు రూ.20 వేలు మాత్రమే ఇస్తామని, మిగిలిన మొత్తంతో తమకు సంబంధం లేదని చెప్పినట్లు ఆరోపించారు.

తమ వద్ద నుంచి మిగిలిన మొత్తాన్ని బ్యాంకు వెలుపల తీసుకున్నారని, ఎనిమిది మంది మహిళల నుంచి డబ్బును ఒక సంచిలో వేయించుకుని, ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమలో మరో మహిళ మొత్తం డబ్బు తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. తరువాత తమకు ఇచ్చిన రుణంలో భాగంగా నెలకు రూ.1,000 చొప్పున చెల్లించాలని చెప్పడంతో, రిసోర్స్ పర్సన్ తాటిపర్తి సునీత కుమారుడు తాటిపర్తి కమల్‌కు ప్రతి నెలా నగదు చెల్లించినట్లు తెలిపారు. ఆ మొత్తాన్ని తమ పేర్లపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిమ్స్ బ్రాంచ్‌లో జమ చేస్తానని కమల్ చెప్పినట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

అద్దంకిలో అన్న క్యాంటీన్ నిర్వహణపై శిక్షణ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 18)

పట్టణంలోని అన్న క్యాంటీన్ నందు సిబ్బందికి క్యాంటీన్ నిర్వహణ, పరిశుభ్రతపై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిఆర్‌పి మరియు అన్న క్యాంటీన్ శిక్షణ అధికారి సౌజన్య పాల్గొని సిబ్బందికి క్యాంటీన్ నిర్వహణ, అనుసరించవలసిన పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ప్రజలకు శుభ్రతతో కూడిన రుచిగల ఆహారాన్ని అందించాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు క్యాంటీన్ లో పరిశుభ్రత చాలా ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సౌజన్య తెలియజేశారు. అనంతరం ఆమె మున్సిపల్ ఏఈ లోకేష్ ను కలిసి అన్న క్యాంటీన్ లో శిక్షణ గురించి చర్చించారు.

అంబేద్కర్ అవమానించిన హమారా ప్రసాద్‌ను ఉరి తీయాలి ప్రజా సంఘాల డిమాండ్





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 18)

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని ఇచ్చి దళిత బహుజనుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అయినప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద భారత రాజ్యాంగం మీద ఈ విధంగా తప్పుడు రాతలు రాయటం హమారా ప్రసాదును పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే భారత రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు తీసుకొచ్చి పరిపాలన విధానాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పరిపాలన విధానం నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులు బొమ్మల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

సంగీత సామ్రాట్ ఎమ్మెస్ బాల సుబ్రమణ్యశర్మ ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 18)

తన సంగీత సాహిత్యాలతో వాగ్గేయకారుడిగా పలు కీర్తనలు రచించి, గానం చేసిన సంగీత సామ్రాట్ ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. త్యాగరాజ సేవాసమితి ఆధ్వర్యంలో మంగమూరు రోడ్డు లోని గాయత్రి మందిరంలో ఎమ్మెస్ బాలసుబ్రమణ్యంశర్మ 97వ జయంతి వేడుకలలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ కర్ణాటక సంగీతంలో విశేషమైన కృషిచేసి సంగీత సామ్రాట్, పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ కు సమకాలికుడిగా దేశ విదేశాలలో అనేక కర్ణాటక సంగీత కచేరీలు నిర్వహించారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టులో పని చేసిన సందర్భంలో కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు అనే అన్నమయ్య సంకీర్తనతో పాటు పలు సంకీర్తనలకు స్వర రచన చేసి చిర కీర్తిని పొందారని అన్నారు. అలనాటి రాష్ట్రపతి వెంకటరమణ చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును, బీహార్ సంగీత నాటక అకాడమీ అవార్డును అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేతులమీదుగా తీసుకున్నారని తెలిపారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఒంగోలులో నివసించడం ఒంగోలుకే గర్వకారణం అని అన్నారు. వారి శిష్యులు అనేకమంది కర్ణాటక సంగీతంలో వెలుగొందుతున్నారని తెలిపారు. శ్రీ త్యాగరాజ సేవా సమితి అధ్యక్షులు పిన్నంరాజు నరసింహారావు మాట్లాడుతూ ఒంగోలులో సంగీత కళాశాలను ఏర్పాటు చేసి దానికి ఆయన పేరుని ఏర్పాటు చేయడమే కాకుండా ఒంగోలులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన లంక తేజశ్రీ గాత్ర కచేరిని ఏర్పాటు చేశారు. వీరికి వాయిద్య సహకారాన్ని నూజివీడుకు చెందిన జె.చంద్రమౌళి వయోలిన్ పై, మంగళగిరి శ్రీధర్ మృదంగం పై అందించారు. ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులును, గాత్ర కచేరి చేసిన కళాకారులను శ్రీ త్యాగరాజ సేవా సమితి పక్షాన ఘనంగా సత్కరించారు. ముందుగా త్యాగరాజ స్వామి కాంశ్య విగ్రహానికి, ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సెక్రటరీ రామచంద్రుని రాధాకృష్ణ, కోశాధికారి పుల్లేటికుర్తి నాగేశ్వరరావు, ఘోరకవి సంపత్ కుమార్, అద్దంకి కృష్ణప్రసాద్, రత్నం, కమిటీ సభ్యులు మద్దిపాటి భార్గవి, విజయలక్ష్మి, నరసింహాసాయి, మద్దిపాటి యశస్వి, తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి కష్టాలకు ‘ఏలూరి’ భరోసా

ఒకే రోజు 7 కుటుంబాలకు రూ.15.41లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం
అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరి
సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సాంబన్న



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 18)

అదో నిరుపేద కుటుంబం.. ఇంట్లో మనిషికి తీవ్ర అనారోగ్యం. చికిత్స చేయించాలంటే లక్షల్లో ఖర్చు. ఆస్తులు అమ్ముకుందామా అంటే సెంటు భూమి లేదు.. అప్పు చేద్దామంటే ఇచ్చే దిక్కు లేదు. కంటినిండా కన్నీరు, గుండెనిండా ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్న వేళ.. ‘నేనున్నానంటూ‘ ఆపన్నహస్తం అందించారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. నియోజకవర్గంలోని ఏడు నిరుపేద కుటుంబాలకు ఒకే రోజు ఏకంగా రూ.15,41,029 ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) వైద్యసాయం మంజూరు చేయించి వారి మోములో ఆనందం నింపారు.

ఆపదలో ఆశాకిరణం...వైద్యం కోసం నిరుపేదలు అప్పులపాలు కాకూడదన్న తపనతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎప్పటికప్పుడు బాధితుల పక్షాన నిలబడుతున్నారు. తన క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, త్వరితగతిన సీఎం సహాయనిధి మంజూరయ్యేలా సీఎంవో వద్ద స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆయన చేసిన ప్రత్యేక కృషి ఫలితంగా బుధవారం ఒకే రోజు ఏడు కుటుంబాలకు ఎల్ఓసీ లేఖలు జారీ అయ్యాయి. అంత పెద్ద మొత్తంలో పేదల వైద్యానికి ఆర్థిక భరోసా అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సేవలోనే సంతృప్తి...రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను అత్యంత వేగంగా పరిష్కరిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పించడంలో పర్చూరు నియోజకవర్గం ముందువరుసలో ఉంటోంది. ఆపదలో ఉన్నామంటూ ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం తలుపు తట్టిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి అండగా నిలుస్తూ ఆపద్బాంధవుడిగా మారారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో పెద్ద మొత్తంలో సహాయం అందడంతో బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాయి.

లబ్ధిదారుల వివరాలు ఇవీ...మార్టూరు మండలం ద్రోణాదులకు చెందిన గద్దల యేసుమరియమ్మ బిడ్డ చికిత్స నిమిత్తం చిలకలూరిపేట వరలక్ష్మి ఆసుపత్రికి రూ.3,07,860 మంజూరైంది. పర్చూరుకు చెందిన దేవర్కొండ నాగేశ్వరరావు వైద్యం కోసం గుంటూరు ఆదిత్య ఆసుపత్రికి రూ.49,319 అందింది. పర్చూరుకే చెందిన షేక్ మస్తాన్‌వలి చిన్నారి చికిత్సకు వరలక్ష్మి ఆసుపత్రికి రూ.3,54,127 సాయం లభించింది. అన్నంబొట్లవారిపాలేనికి చెందిన వంకాయలపాటి వీరయ్యకు గుంటూరు అర్క ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అత్యధికంగా రూ.5,00,000 మంజూరైంది. చెరుకూరుకు చెందిన కొమ్మనబోయిన కామేశ్వరి చికిత్స కోసం విజయవాడ రియా ఆసుపత్రికి రూ.50,289 దక్కింది. మార్టూరుకు చెందిన కుంచాపు మౌనిక బిడ్డ వైద్యం కోసం వరలక్ష్మి ఆసుపత్రికి రూ.1,53,899 అందింది.

పర్చూరుకు చెందిన వంగిపురం మాణిక్యాలదేవికి అర్క ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.1,25,535 విడుదలైంది.

పొదిలిలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సత్కారం

గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ
నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులకు సముచిత గౌరవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 18)

పట్టణంలోని ఎన్జీవో భవనంలో గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా పొదిలి యూనిట్ పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. గాండ్ల సంక్షేమ సంఘ నాయకులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో ఈ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బట్టు పిచ్చయ్య దంపతులను, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఏరువ వెంకట్రామయ్యను, అదే పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నలబోలు కోటేశ్వరరావు దంపతులను శాలువాలు, పూలదండలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు తమ విధులను అత్యంత నిబద్ధత, క్రమశిక్షణతో నిర్వర్తించడమే కాకుండా, పాఠశాలల అభివృద్ధికి తమదైన శైలిలో శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు బట్టు పిచ్చయ్య, ఏరువ వెంకట్రామయ్య, నలబోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి గాండ్ల సామాజిక వర్గం తరఫున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అభినందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి పెద్ద సుబ్బారావు, ప్రభాకర్, శ్రీనివాసులు, శివయ్య, గుంటిక కృష్ణ, దుడ్డు శంకర్, యూత్ కన్వీనర్ అనూష, మహిళా కార్యదర్శి చంద్ర, తదితరులు పాల్గొని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.


మైదుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మురుగు కాలువల పై ప్రత్యేక దృష్టి

ప్రజలకు చేరువయ్యేలా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలి





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 18)

మైదుకూరు మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి పురోగతి పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మైదుకూరు మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరాలను కలెక్టర్‌కు అందించారు. తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, పట్టణ ప్రణాళిక, గృహ నిర్మాణ అనుమతులు, పట్టణ పేదల అభివృద్ధి, వివిధ అభివృద్ధి పథకాల కింద చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మైదుకూరు పట్టణంలో ప్రస్తుతం భూగర్భ జలాల ఆధారంగా తాగునీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి వనరుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న తాగునీటి అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పైపుల ఏర్పాటు, నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణం, నీటి శుద్ధి కేంద్రం తదితర పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో రోజువారీ తాగునీటి అవసరం, ప్రస్తుతం అందుతున్న నీటి పరిమాణం, ఉన్న లోటుపై అధికారులు వివరించారు. ప్రస్తుతం బోరు బావుల ద్వారా 3.65 మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవుతుండగా, అవసరానికి తగ్గ నీటి లభ్యత కోసం ప్రత్యామ్నాయ, శాశ్వత వనరుల పై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రహదారుల అభివృద్ధి, గుంతల పూడ్చివేత, మురుగు కాలువల నిర్మాణం, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా కాలువల్లో పూడిక తొలగింపు పనులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మైదుకూరు మున్సిపాలిటీలో వివిధ నిధులతో కొనసాగుతున్న రహదారులు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరు చేయడం, చెత్త తరలింపు, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, ప్రజలకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది సేవలపై ప్రజాభిప్రాయాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరిదిద్దాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్య శాఖల్లో సేవలను పటిష్టం చేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల ఖాళీలను పూరించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర పథకాల కింద చేపడుతున్న పనులను కూడా కలెక్టర్ సమీక్షించారు. నీటి సరఫరా మెరుగుదలతో పాటు చెత్త నిర్వహణ, వ్యర్థాల శుద్ధి, పాత చెత్త తొలగింపు, భూమి పునరుద్ధరణ వంటి పనులు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల మధ్య అవసరమైన అనుమతులు, భూ సంబంధిత అంశాలు, ఇతర శాఖల సమన్వయంతో పరిష్కరించాల్సిన సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై సమన్వయంతో చర్యలు చేపట్టి అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీ తోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా అమలు చేయాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేందుకు ప్రజాప్రతినిధుల తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని శాఖలవారీగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పరిష్కారానికి స్పష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, తహసీల్దార్ రాజ సింహా నరేంద్ర, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 18)

స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు, ఆదేశాల మేరకు నిర్వహించే క్రమబద్ధమైన త్రైమాసిక (మూడు నెలలకొకసారి) తనిఖీల్లో భాగంగానే ఈ గోడౌన్లను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. భద్రతా ఏర్పాట్లను, సీలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) మల్లికార్జునుడు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ శ్రీకాంత్‌రెడ్డిలతో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.3 కోట్ల జిజిఎఫ్ నిధులతో శ్రీ ఈశ్వరీదేవి మఠం సమగ్ర అభివృద్ధి

భూమిపూజతో పనులను ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, సెప్టంబర్ 18)

ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన బ్రహ్మంగారి మఠం పట్టణంలోని శ్రీ ఈశ్వరీదేవి మఠం రూపురేఖలు మారనున్నాయి. మఠం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ కింద రూ.3 కోట్ల భారీ నిధులను మంజూరు చేయగా, ఈ అభివృద్ధి పనులకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రాంగణంలో శంకుస్థాపన మరియు భూమిపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించగా, ఎమ్మెల్యే స్వామివారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకే జిజిఎఫ్ నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తూ, నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలోని ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







వెలిగొండ నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా వుంది

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 18)

వెలిగొండ నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో వెలిగొండ ముంపు గ్రామమైన గొట్టిపడియ నిర్వాసితులకు సంబంధించిన పశువులకు నెల రోజులు సరిపడ దాణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు అదనంగా నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామన్నారు. మహిళలకు పసుపు కుంకుమ కింద చీరలు పంపిణి చేసామన్నారు. దీనికి అదనంగా పశువులకు నెల రోజులు సరిపడా దాణ అందజేస్తున్నామని తెలిపారు. అంతే కాక ఈ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని, నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని, కొత్తగా ఏర్పడుతున్న ఆర్ఆర్ కాలనీలలో ప్రజలు ఎటువంటి విద్వేషాలు లేకుండా ఐక్యమత్యంతో జీవించాలని కోరారు.

వైసిపి పాలనలో టిడ్కో ఇళ్లు సర్వనాశనం ఎమ్మెల్యే జూలకంటి

మెటిరియల్ దొంగలపై చర్యలు తప్పవు

అర్హులందరికీ పక్కా గృహాలు నిర్మించడమే లక్ష్యం





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 18)

వైసీపీ రాక్షస పాలనలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేసి వేడుక చూశారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు హౌసింగ్ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్దిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు పక్కా గృహాలను నిర్మించాలని టీడీపీ ప్రభుత్వంలో ఆనాడు మాచర్ల పట్టణంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పాడుపెట్టిందని ధ్వజమెత్తారు. మరోవైపు వైసీపీ నాయకులు దొంగలుగా మారి, టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సిద్దంగా ఉంచిన ఇసుక, కంకర, సిమెంట్, ఇనుము దొంగలించి, ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన అందరికీ ఇళ్లు అందజేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. అనంతరం ప్రజాదర్భార్ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదుల అర్జీలను స్వీకరించి, తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య సాయం కోసం వివరాలను నమోదు చేసుకున్న అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సీఐ వేణుబాబు, హౌసింగ్ డీఈ బాలజీ నాయక్, ఏఈ మరియదాసు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, బృంగా రమణారావు, కొమెర దుర్గారావు, వజ్రం నాయక్,గుత్తి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ పురపాలక సంఘాన్ని సందర్శించిన రీజనల్ డైరెక్టర్







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 18)

రీజనల్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నాగరాజు శుక్రవారం బద్వేల్ పురపాలక సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘంలోని అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆయా సెక్షన్లలో జరుగుతున్న పనుల పురోగతి, పెండింగ్ అంశాలు మరియు పరిపాలనా పనితీరుపై సమీక్షించారు. అలాగే, రాబోయే లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి పురపాలక సంఘం చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల సన్నద్ధత (ప్రెపరెడ్నెస్) పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన పనులను సమన్వయంతో, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేసి, నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

వినాయకుడిని దర్శించుకున్న టిడిపి సీనియర్ నాయకులు రితీష్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 18)

వినాయక చవితి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్లకూడల్లోని ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన వినాయకుని టిడిపి సీనియర్ నాయకులు రితీష్ రెడ్డి, లోయర్ సగిలెర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ మేరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, మన్యం సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరుల పూటీ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా, కనుమరుల పూటీ లక్ష్మయ్య, జగదీశ్వర్ రెడ్డి, విద్యానగర్ సాంబశివారెడ్డి, తెలుగు మండలి యువత నవ జ్యోతి రెడ్డి, బిజి వేముల రాజశేఖర్‌రెడ్డి, వెంకటయ్య యాదవ్, పోకల సాంబశివారెడ్డి, పొన్న రాజేష్, బిజివేముల విజయ్‌రెడ్డి, అంకన వెంకటసుబ్బారెడ్డి, బైసాని జయరామిరెడ్డి, బెస్తవేముల సునీల్, భూపాలం రాఘవేంద్ర, పెసల సుబ్రహ్మణ్యం, చెవుల కృష్ణమూర్తితో పాటు పలువురు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు కేవి సుబ్బారావు, సగల సురేష్‌బాబు, సముద్రాల సురేష్, గుడిగుంట్ల ప్రసాద్, ముచ్చర్ల సురేంద్ర, దొంతంశెట్టి జయకుమార్, సముద్రాల పుల్లయ్య, పత్తి వెంకట నరసింహారావు ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, దర్శి సుమన్, పలువురు కమిటీ సభ్యులు వినాయకుడిని దర్శించుకున్న పలువురు నాయకులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారరి వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాకే ఓట్లు అడగండి

మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి
రాబోయే రోజుల్లో మైదుకూరుకు తాగునీటి కష్టాలు తథ్యం
శ్రీశైలం నిండినా రాయలసీమకు నీళ్లివ్వక ప్రభుత్వం ద్రోహం



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 18)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ మోసపూరిత వైఖరికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మైదుకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ మళ్లీ కొత్త అబద్ధాలతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ 18 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున గత 26 నెలలకు గాను దాదాపు రూ.50,000 ప్రభుత్వం బాకీ పడిందని, ఆ డబ్బులు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడిగే హక్కు టీడీపీ నాయకులకు ఉంటుందని స్పష్టం చేశారు. 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, ఒక్కో మహిళకు దాదాపు లక్ష రూపాయల వరకు బాకీ పడి మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందర కాగితాల మీద సాకులు చెప్పకుండా, అర్హులైన కొత్త వారందరికీ వారం రోజుల్లోగా పెన్షన్లు మంజూరు చేసి నగదు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకుండా కూటమి ప్రభుత్వం దారుణంగా దగా చేసిందని మండిపడ్డారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆసరా, చేయూత, ఉచిత పంటల బీమా పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. రాబోయే మున్సిపల్, మండల, పంచాయతీ ఎన్నికల్లో టీడీపీకి అడ్రస్ లేకుండా చేస్తేనే ప్రభుత్వం దిగివచ్చి హామీలు నెరవేరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రాబోయే జనవరి నెల తర్వాత మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ కరువు పరిస్థితులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం రిజర్వాయర్‌కు దాదాపు 270 టీఎంసీల వరద నీరు వచ్చిందని తెలిపారు. పోతిరెడ్డిపాడు ద్వారా వెలుగోడు, బ్రహ్మంసాగర్, ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 రిజర్వాయర్లతో పాటు కేసీ కెనాల్, తెలుగుగంగ పరిధిలోని ఎర్రచెరువు, చిన్నకంపల్లె, నువ్వులకట, రావులపల్లి, కలసపాడు, పోరుమామిళ్ల, బ్రహ్మంగారిమఠం చెరువులను నీటితో నింపడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. శ్రీశైలంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు మళ్లించకుండా, పవర్ జనరేషన్ పేరుతో నాగార్జునసాగర్‌కు తరలిస్తూ చంద్రబాబు రాయలసీమకు ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపివేసి ప్రాంతీయ ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. నీటి కొరత వల్ల భూగర్భ జలాలు అడుగుంటి బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు లేక పశుగ్రాసం కొరత ఏర్పడి, గతంలో రూ. 110 ఉన్న వరి గడ్డి కట్ట ధర ఇప్పుడు రూ. 320కి చేరిందని, రాబోయే రోజుల్లో రూ. 500 అయినా ఆశ్చర్యం లేదన్నారు. రైతులకు పగటిపూట ఇవ్వాల్సిన 9 గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వకుండా, రాత్రి 10 గంటల నుంచి ఉదయం వరకు ఇస్తూ రైతులను రాత్రివేళల్లో తీవ్ర అవస్థలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి చెప్పి, మైదుకూరు నియోజకవర్గంలో తాగునీటి, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఫ్లైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలి

జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎం రమేష్ బాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఆదేశాల ప్రకారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఫ్లైడే డ్రైడే కార్యక్రమాన్ని గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రమైన వెంకటేశ్వర కాలనీలో నిర్వహించిన ఫ్లైడేడ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి డిసెంబర్ వరకు వర్షాకాలం కాబట్టి ఈ సమయంలో కీటక జనిత సంబంధమైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కీటక జనిత వ్యాధుల నివారణకు దోమ నిరోధక సంబంధించిన చర్యలు చేపట్టడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అను పరాన్న జీవి ద్వారా ఆడ ఎనాఫిలిస్ దోమ ద్వారాను డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టిఐ అను దోమ ద్వారా ప్రజలకు వస్తుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన కారణంగా పరిస్థితులు దోమలు పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని తద్వారా సమాజంలో కీలక జనిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం అపరిమితంగా ఉంటుందని పేర్కొన్నారు. కావున ప్రజలు దోమతెరలను వాడటం నీటి వనరులను మూతలు పెట్టడం ద్వారా టైర్లు కొబ్బరి బొండాలు వాడని కూలర్లలో మీరు నిలవకుండా చూడడం ద్వారాపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనటం ద్వారా ఫ్లైడే డ్రైడే కార్యక్రమాన్ని విధిగా పాటించడం వంటి చర్యలు చేపట్టడం వలన దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కార్యక్రమములో సిబ్బందితో పాటు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంఓ రమేష్‌బాబు ఆసుపత్రిలో జరుగుతున్న ల్యాబ్ టెక్నీషియన్‌కు సంబంధించిన టెస్టుల రికార్డులు, ఫార్మసీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షాహిన, సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సాగర్, హెచ్‌వి ఏ పద్మావతితో పాటు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు , మలేరియా కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరూ ఒక లక్ష్యంతో చదవాలి
దాతలు కొండయ్య, రమాదేవిలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 18)

మండలంలోని చెన్నారెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు అధ్యక్షతన చదువు ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్ని ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పాల్గొన్నారు. పతరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు సహకారంతో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా చిన్ని సేవా సంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఒక లక్ష్యంతో చదవాలని అన్నారు. చదువే ఉన్నత స్థాయికి చేరుస్తుందని వార ఽచదువు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరికి ఫోన్ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి ప్రవర్తన కలిగి, ఉన్నతలక్ష్య సాధన కోసం కష్టపడి చదివి మంచి భవిష్యత్తు కలిగి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివే అలవాటును పెంపొందించుకోవడానికి వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు చక్కగా చదువుకొనుటకు అన్ని విధాలా ప్రధానోపాధ్యాయుల సహకారం లభిస్తుందని, ఉపాధ్యాయుల సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఎన్ఎంఎంఎస్ సంస్థ వారు మెటీరియల్స్‌ను గత 4 సంవత్సరాల నుండి మండలంలోని అనేక ఉన్నత పాఠశాలలకు అందించిన ఇంగ్లీష్ అసిస్టెంట్ పెరుమాళ్ళ కోటి మోహన్ సేవలను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు, చిన్ని సేవా సంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, ఉపాధ్యాయులు రవి శేఖర్‌రెడ్డి, నరసింహారావు, కోటి మోహన్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్ బాబు, కిషోర్, జ్యోతి పాల్గొన్నారు.


పాదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భూమా రమేష్‌కు సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 18)

పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన వైసీపీ నాయకులు భూమా రమేష్‌ను అమ్మవారిశాల వద్ద పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, యక్కలి శేషగిరిరావు, కొత్తూరు శీను, సోమిశెట్టి శ్రీను, పైడిమర్రి తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఓం గోదాములను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శుక్రవారం స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోదాములను పరిశీలించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల తలుపులు తెరిచి, వాటిలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. వాటి స్థితిగతులను, భద్రపరిచిన తీరు, ఈ ప్రాంగణంలో కల్పించిన పోలీస్ సెక్యూరిటీ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ పీవీ రమణ, టిడిపి ప్రతినిధి కె అంకరాజు, బిజెపి ప్రతినిధి ఆర్ అజయ్ కుమార్, వైయస్సార్ సిపి ప్రతినిధి పి రాజీవ్, కాంగ్రెస్ ప్రతినిధి రసూల్, బీఎస్పీ ప్రతినిధి ఎన్ రవికుమార్, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

చుండిలో కరువు విలయతాండవం

1500 ఎకరాలలో పైరువేయని మినుము 1000 ఎకరాలలో పైరు వేయని మిర్చి పశుగ్రాసం కొరతతో 300 గేదెలను కళేబరాలకు తెగనమ్ముకున్న పశుపోషకులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 18)

మండలంలో ఎలినినో ప్రభావంతో వర్షాలు లేక మినుము, మిర్చి, జనుము, పశువుల మేత పైరువేయలేకపోయారు. అసలే పొగాకు పంటకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలలో కూరుకుపోయిన రైతాంగంపై ఎలినినో గోరుచుట్టుపై రోకటిపోటులా తయారయింది. 90 శాతం పంటవేయకపోగా వేసిన 10 శాతం పంట ఎండిపోయింది. నిమ్మ, బత్తాయి తోటలకు బోర్లలో నీరు అడుగంటిపోయి ఎండిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. పొగనారు మళ్ళు పెట్టే అదనుదాటిపోతున్న ధైర్యంచేసి నారుమళ్ళు పెట్టలేని స్థితి. పొగనారు ధరలపై ఇప్పటి నుండే ఆందోళన చెందుతున్నారు. పశుగ్రాసం లేక పోలాలలో పశువులకు త్రాగటానికి నీరులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న పశువులను మేతలేక, ఎక్కువధరకు కొనలేక 300 గేదెలను కళేబరాలకు తెగనమ్ముకోవాల్సివచ్చింది. మరోకవైపు పంటలు వేయకపోవడంతో వ్యవసాయకూలీలకు పనులు లేక విబిజి రామ్ జి పనులు సక్రమంగా జరగక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతూ అర్ధాకలితో జీవిస్తున్నారు. ఈ స్థితిలో ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి సహాయచర్యలు చేపట్టాలని, పంట వేయని రైతులకు ఎకరాకు 10 వేలు, పంట వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, ఎండిపోతున్న నిమ్మ, బత్తాయి తోటలను కాపాడుకోవటానికి సబ్సిడితో బోర్లు వేయించటం,విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలని,సబ్సిడిపై పశుగ్రాసం సరఫరా చేయడం, కొండ, వాగు, ప్రభుత్వ బీడు భూములలో బోర్లువేసి పశువులకు నీటి తొట్లు ఏర్పాటుచేయడం, విబిజి రామ్ జి పధకం క్రింద పేదలందరికి పనులు కల్పించడం,ఉచితంగా నిత్యావసర సరుకులు అందించాలని సిపియం నాయకులు కోరారు. ఈ సమస్యపై సెప్టంబర్ 21 తహశీల్దార్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని కోరుతున్నారని తెలిపారు.

మన్నేటికోటలో పోషణ మాసం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 18)

మండలంలో మన్నేటికోట గ్రామపంచాయతీ నందు శుక్రవారంఎస్సీ కాలనీలో పోషణ మాస ఉత్సవాలు ఘనంగా సిడిపిఓ మాధవి లత, రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మాట్లాడుతూ గర్భిణీలకు తల్లులకు పోషకాహారం గురించి అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే బాలామృతం, బాల సంజీవుని కిట్లు, ప్రోటీన్ ఫుడ్స్, పాలు, గుడ్లు, ఆకుకూరలు, జెండాకి ఎన్ని రంగులు, ఆ రంగుల వర్ణం ఉన్న ఫుడ్స్ గురించి ఆకుపచ్చని వర్ణంలో ఉన్న ఆకుకూరలు, కూరగాయలు తెలుపు వర్ణంలో ఉండే పాలు గుడ్లు, జున్ను పన్నీరు ఫుడ్స్ గురించి క్యారెట్ కూరగాయలు గురించి తెలియజేశారు. ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు తినిపించాల్సిన ఆహారం, తల్లులు తినవలసిన ఆహారం, ఇమ్యునైజేషన్, ప్రధానమంత్రి మాతృత్వ వందన పథకం, అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే ఫుడ్స్, తల్లులకు 6 నెలలు నిండిన బిడ్డలకు సమతుల్యమైన ఆహారం గురించి, వివిధ రకాలలో ఎలా తినిపించాలి, మాంసాహారం, శాఖాహారం పిల్లలకి ఏ నెలలో ఏ రకాలుగా తినిపించాలి, ఎంత క్వాంటిటీలో తినిపించాలి, చక్కెర, ఉప్పు, నూనెలు ఎక్కువ వాడకం వల్ల వచ్చే సమస్యల గురించి గర్భవతిగా ఉన్నప్పటి నుంచి బిడ్డ రెండు సంవత్సరాలు నిండే వరకు వెయ్యి రోజులు తల్లి, బిడ్డ సంరక్షణ గురించి తల్లులకి అవగాహన కల్పించారు. మన్నేటికోట గ్రామంలో 5 అంగన్వాడీ సెంటర్లో నందు అంగన్వాడి టీచర్లు పద్మావతి, తిరుమల, మాధవిలత, మాధవి, విజయలక్ష్మి, గర్భిణీలు పాలిచ్చే తల్లులు, పిల్లల తల్లులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు.





ఘనంగా పెద్ది సుధాకర్ జన్మదిన వేడుకలు ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో పెద్ది సుధాకర్ కు తనదైన ముద్ర



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 18)

బద్వేలు పట్టణంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసిన పెద్ది సుధాకర్ జన్మదిన వేడుకలు శ్రీ గురు కాఫీ కేఫ్ సెంటర్ ఆవరణంలో 'ఫ్రెండ్స్ బ్యాచ్' కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవలు : పెద్ది సుధాకర్ బద్వేల్ ప్రాంతంలో ఆధ్యాత్మిక సేవా తత్పరుడిగా, దానధర్మాలకు నిలయంగా పేరుగాంచారు. పట్టణంలోని అనేక దేవస్థానాల అభివృద్ధికి విరాళాలు అందిస్తూ, ఆలయాల్లో జరిగే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఆయన చేస్తున్న దాన ధర్మాలు, సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.

విద్యాభివృద్ధికి కృషి... బద్వేల్ ప్రాంతంలోని సరస్వతి శిశు మందిరం సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారు. పాఠశాల రూపురేఖలు మార్చడంలో, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో సుధాకర్ అందించిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు...ఈ జన్మదిన వేడుకల్లో ఫ్రెండ్స్ బ్యాచ్ కమిటీ సభ్యులు భూమిరెడ్డి వెంకటేష్, చంద్రశేఖర్, వల్లంకొండు వెంకటరమణ, కాలువ చెన్నయ్య, ఈగ సుబ్బారెడ్డి, తుమ్మ శేఖర్ బాబు, బత్తల శ్రీనివాసులు, పబ్బతి సత్యనారాయణ, పిన్నిబోయిన నరసింహ యాదవ్, గురు కాఫీ కేఫ్ అధినేత సుబ్బారాయుడుతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ది సుధాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామివారి ఆశీస్సులతో ఆయన కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



వినాయకచవితి ప్రత్యేక పూజలో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 18)

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ రామ్‌నగర్ 5వ లైన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం ఐదవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి మెడలో కరెన్సీ నోట్లతో ప్రత్యేక దండను అలంకరించారు. సాయంత్రం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్, ఉత్సవ కమిటీ సభ్యులు గడ్డం ఆదినారాయణ, గడ్డం శ్రీనివాసరావు, గడ్డం పోతురాజు, గడ్డం పూర్ణచంద్రరావు, షేక్ సిద్దిక్ (బబ్లు), షేక్ ఫిరోజ్, షేక్ నాగూర్‌వలి, కే దుర్గాసాయి, జి నాని, ఆర్ చంటి, ఎస్ సాయి, పాలపర్తి లక్ష్మి నారాయణ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.







కంభంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 18)

కంభం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబరు 9వ తేదీ నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. "మన అంగన్‌వాడీ-మన బాధ్యత" అనే ప్రధాన అంశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పోషకాహారం, ఆరోగ్యం, బాలల వికాసం, సమాజ భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం గురించి వివరించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకురాలు పి లలిత సుజాత మేడం మాట్లాడుతూ ప్రతి తల్లికి, ప్రతి బిడ్డకు సరైన పోషణ అందేలా కృషి చేయాలని సూచించారు. తల్లులు వైవిధ్యమైన పోషకాహారాన్ని తీసుకోవడంతో పాటు పిల్లల ఆరోగ్యం, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆటలు, పాటలతో కూడిన కార్యక్రమాల ద్వారా చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె కరిష్మా, బివి లక్ష్మి, వై పద్మావతి, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, మార్కూరు, సెప్టంబర్ 18)

మార్కూరు మండల పరిధిలోని బొల్లాపల్లి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వారికి తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.చిత్తారి చిన్న పెద్దన్న, కప్పెర అంజయ్య, తూర్పాటి పెద్ద వెంకటయ్య, కప్పెర రవిబాబు, విభూది హనుమంతుతో పాటు 20 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దన హనుమంతరావు , గొట్టిపాటి నరసింహారావు అడ్డగడ్డ నాగేశ్వరరావు, కుక్కపల్లి వెంకట్రావు, కరణం మారుతి తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

జాతీయ ఉపకారవేతన (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఎంపికైన విద్యార్థులకుప్రోత్సాహక బహుమతులు







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 18)

మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల పియంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల శనివారం 2025-26 విద్యా సంవత్సరంనకు గాను జాతీయ ఉపకార వేతనపరిక్ష (ఎన్ఎంఎంఎస్)లో ఎంపిక కాబడిన పాఠశాల విద్యార్థులు కె కవిత, డి గురు సాయిలకు, మండల, జిల్లా స్థాయి పోటీ పరిక్షలలో ప్రతిభ కనబరిచిన 10 తరగతి చదువుతున్న విద్యార్థులు జి వర్షిత, జి వెంకటేశ్వరరెడ్డిలకు స్టడీ చైర్స్, ప్యాడ్లను మండల పరిధిలోని బుడ్డపల్లె గ్రామస్థులు దేవెండ్ల కొండయ్య, రమాదేవి దంపతులు పోత్సాహక బహుమతులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆది దంపతులు దేవేడ్ల కొండయ్య, రమాదేవిలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చక్కగా చదివి విద్యలో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని విద్య పై ఇష్టంతో కష్టపడి చదివి విద్యలో రాణించాలన్నారు. చదువుతో పాటు మంచి సంస్కారం, సంస్కృతి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం దేవేండ్ల కొండయ్య ధర్మపత్ని రమాదేవిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలకపాడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది వారిని ఘనంగా శాలువాతో పూలమాలలు వేసి సన్మానించారు.

వినాయకుని దర్శించుకున్న వైసిపి నాయకులు విశ్వనాథరెడ్డి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 18)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి నాలుగు రోడ్ల కూడలిలో వినాయకుడిని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అదనపు సమస్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి, స్టేట్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాలస్వామి, తో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు వారికి ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, స్వామి వారి వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య వర్తక సంగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను జిల్లా స్థాయిలోనే అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజలందరికీ వినాయకుని ఆశీర్వాదాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటూరి సమక్షంలో టిడిపిలోకి వలసలు

ఓగూరు ఆదిఆంధ్ర కాలనీ నుంచి 15 కుటుంబాలు చేరిక

పసుపు కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 18)

మండలంలోని ఓగూరు పంచాయతీలో ఆదిఆంధ్ర కాలనీకి చెందిన 15 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం వారంతా పసుపు కండువాలు కప్పుకున్నారు. కాలనీకి చెందిన రావినూతల వెంకటేశ్వర్లు, మార్తమ్మ, సుధాకర్, అనిల్, కరేటి రామారావు, గంగమ్మ, పౌలురాజు, సోనీ, బాణాల మరియదాసు, రత్తమ్మ, గద్దె ఏసుబాబు, స్మైలీ, మొండితోక మరియమ్మ, ధరణి, గద్దె శోభమ్మ, కోటేశ్వరరావు, చిన్నమ్మాయి, శ్రీను, ప్రభుదయ, సారమ్మ కోటా మహేష్, రాఘవ తదితర కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి దళితులకు ఎంత గౌరవం ఇస్తున్నారని, మొదటిసారిగా తమ సామాజిక వర్గానికి చెందిన మహిళను ఏఎంసి స్థానంలో కూర్చోబెట్టారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తమ గ్రామంలో అభివృద్ధి పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నారని వారు కొనియాడారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు, కొత్తగా పార్టీలోకి చేరుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాయకులంతా ఐకమత్యంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పచ్చవ తిరుపతిస్వామి, అల్లం రాధయ్య, కరేటి నాగభూషణం, డొక్కా రూబేను, పోలిపోగు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.







కల్తీ, నాసిరకం ఆహారం పై కఠిన చర్యలు

జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత కడపలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాల పై ముమ్మర తనిఖీలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 18)

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఆహార పదార్థాల పంపిణీ కేంద్రాలు, పన్నీర్, పాల ఉత్పత్తుల కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఓవి రాముడుతో కలిసి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ ప్రక్రియలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వంటశాలల పరిశుభ్రత, ఆహారం తయారు చేసే ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాలను నిల్వ చేసే విధానం, నిల్వ ఉష్ణోగ్రతలు, గడువు తేదీలు తదితర అంశాలను తనిఖీ చేశారు. అదే విధంగా హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగిస్తున్న వంట నూనెల నాణ్యత, కూరగాయలు, పాలు, పన్నీర్, ఇతర పాల ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల్లో కల్తీకి అవకాశం ఉన్న ప్రాంతాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించని విధానాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను నిల్వ చేస్తున్నారా? పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తున్నారా? అనే అంశాలను కూడా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న పన్నీర్, పాల ఉత్పత్తులు, ఇతర ఆహార పదార్థాల నుంచి నమూనాలను సేకరించినట్లు డాక్టర్ హరిత తెలిపారు. సేకరించిన నమూనాలను నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం ఆహార పరిశోధన ప్రయోగశాలకు పంపినట్లు పేర్కొన్నారు. ప్రయోగశాల నుంచి వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఆహార పదార్థాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని, లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రయోగశాల నివేదికల్లో నిర్ధారణ అయితే సంబంధిత యాజమాన్యాలపై ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హరిత స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కల్తీ లేదా నాసిరకం ఆహారాన్ని విక్రయించే వారిని ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించడం ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు ఉన్నా, కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు గుర్తించినా ప్రజలు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇందుకోసం 104/1967 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ, పంపిణీ కేంద్రాలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ హరిత, ఓ.వి. రాముడు తెలిపారు. ఆహార భద్రతా నిబంధనలను ప్రతి యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని, వంటశాలలు, నిల్వ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ తనిఖీల ఉద్దేశం కేవలం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం మాత్రమే కాదని, ఆహార వ్యాపార నిర్వాహకుల్లో నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రత పై మరింత అవగాహన పెంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.



